## పెండ్లిమర్రిలో విద్యార్థుల భారీ ర్యాలీ



పెండ్లిమర్రి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి సీఈవో ఓ బులమ్మ, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం బస్టాండు వద్ద విద్యార్థులు అధికారులు మానవ హారం ఏర్పాటు చేసి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శివరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా, మండల విద్యాశాఖాధికారి సుజాత, గ్రామ సర్పంచ్ నాగమల్లారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారికి ఇండ్లు స్థలాలు ఇళ్ళు మంజూరు చేయాలని వినతి

రైల్వేకోడూరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన శుక్రవారం సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గం లో అర్హులైన వారు వేలల్లో ఉన్నారని వారందరిని గుర్తించి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇంటి పట్టాలు ఇళ్ళు మంజూరు చేయాలని ఆయన కోరారు అనంతరం తహశీల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు జయసింహ, సుబ్బయ్య తదితర్లు పాల్గొన్నారు.

## మూడు బంగారు పథకాలు

రైల్వే కోడూరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



పట్టణంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎస్ అఫ్రీన్ ఫస్ట్ బైపిసి విశ్వవిద్యాలయ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్లో నూరు మీటర్లు, వెయ్యి మీటర్ల స్కేటింగ్ విభాగాల్లో మూడు బంగారు పథకాలు గెలుచుకొని ఫిబ్రవరి 24 25 26 తేదీల్లో మధ్యప్రదేశ్ లో జరుగునున్న అఖిల భారత సాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల మాట్లాడుతూ ప్రతిభను విద్య తో పాటు క్రీడలలో చూపించాలన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా పట్టుదల, ప్రతిభను కనపరచాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్లు పి శ్రీనివాసులు, అడపాల శివకుమార్, ఫిజికల్ డైరెక్టర్ పుల్లారావు పాల్గొని అఫ్రీన్ కు జాతీయ పోటీలలో మరింత గొప్ప విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఆర్థిక లావాదేవీలపై శిక్షణ



రైల్వే కోడూరు ఫిబ్రవరి 15 ప్రభాత వార్త..

రైల్వేకోడూరు మండలంలోని వెలుగు కార్యాలయం ఆధ్వర్యంలో ఆర్థిక లావాదేవీలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రైల్వేకోడూరు ఏపిఎం వసుంధర దేవి అన్నారు. శనివారం రైల్వేకోడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో గత మూడు రోజులుగా ఆర్థిక లావాదేవీలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సంబంధిత సీసీలు, సిబ్బంది యానిమేటర్లు, ఎన్ ఎల్ ఆర్ ఎం ద్వారా ఆర్థిక లావాదేలపై శిక్షణ కార్యక్రమాన్ని మూడు రోజులు నిర్వహించినట్లు వారి తెలిపారు. ముఖ్యంగా తీసుకున్న నగదు సక్రమంగా కట్టే విధి విధానాలను తెలుసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హరిబాబు నారాయణ రవిచంద్ర మహేష్ రామచంద్రారెడ్డి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం శుభ్రంగా ఉండాలి




బ్రహ్మం గారి మఠం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని బ్రహ్మంగారిమఠం మండల ఎంపీడీవో వెంగముని అధ్యక్షతన శనివారం నాడు బ్రహ్మంగారిమఠంలోని ఐదు రోడ్ల కూడలి నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ వీరనారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తేదేపా సీనియర్ నాయకులు యస్ ఆర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఐదు రోడ్ల కూడలి నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లక్ష్యాలను గురించి గ్రామ ప్రజలకు వివరించారు అనంతరం ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకొని ఉన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నెలలో మూడవ శనివారం చేపట్టిందని ప్రతి గ్రామం స్వచ్ఛతగా ఉండాలని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దామోదర్ రెడ్డి, ఏవో మల్లికార్జున్ రెడ్డి సోమిరెడ్డి పల్లె సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తెదేపా నాయకులు మేకల సుధాకర్, అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న పూల వ్యాపారి

కలికిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో తోపుడు బండిపై పూలు విక్రయిస్తూ జీవనం గడిపే పూల వ్యాపారి శనివారం తనకు దొరికిన 20 గ్రాములు బంగారు చైను ఉన్న పరుసును పోలీసు స్టేషన్‌ను వెళ్లి పోలీసులకు అందజేసి శభాష్ అనిపించుకున్నారు. కలికిరి పంచాయతీ జడావాండ్లపల్లెకు చెందిన మహిళ అమరావతి కలికిరికి తన సొంత పనుల కోసం వచ్చి పరుసు పోగొట్టుకుంది. దీంతో అమరావతి ఏఎస్సై లీలావతికి ఫిర్యాదు చేసింది. ఏఎస్సై పరుసు చోరీపై ఆరా తీస్తుండగా పూలవ్యాపారి రెడ్డప్ప బంగారు చైను ఉన్న పరుసును కలికిరి పీఎస్‌కు తెచ్చి ఇచ్చాడు. అనంతరం ఏఎస్సై బాధితురాలు అమరావతికి బంగారు చైను ఉన్న పరుసును అందజేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలలో ఎక్కడైనా సొత్తు దొరికితే దోచుకుందాం అన్న తరుణంలో రెడ్డప్ప దొరికిన పరుసును పోలీసులకు అందజేయడంతో పోలీసులు, ప్రజలు అభినందించారు.

## రెవెన్యూ అధికారుల చొరవతో భూ సమస్య పరిష్కారం



కలికిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ చెరువుముందర కురవపల్లెలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భూ సమస్య కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్ పర్యవేక్షణలో కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప ఆ సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామానికి చెందిన రామచంద్ర అనే రైతుకు అదే గ్రామానికి చెందిన నారాయణకు గత కొద్ది రోజులుగా భూ సమస్య ఉంది. ఈ సమస్య రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో మండల సర్వేయర్ రెడ్డప్ప, స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్, మాజీ సర్పంచ్ ఆనంద్‌రెడ్డి, గ్రామస్థుల సమక్షంలో సర్వే నిర్వహించి భూ సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే పెద్దల సమక్షంలో సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఏమైనా సమస్యలుంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని సర్వేయర్ తెలిపారు.

## మార్కెట్లో మండి వేలం పాట సంచలనం

గుర్రంకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

స్థానిక టమోటా మార్కెట్ యార్డులో పదో నెంబర్ మండే కి శనివారం ఉదయం వాల్మీకిపురంలో వేలంపాట జరిగింది వేలంపాటలో ఐదు మంది పాల్గొన్నారు. ముగ్గురు గైరహాజరయ్యారు పోటాపోటీగా పాల్గొన్న వేలంపాట దారుల్లో సంచలనాత్మక వేలంపాట రూ.1,27, 100 పలికింది .ఇంత భారీ ధర పలకడంతో అధికారులు నివ్వెర పోయారు. గుర్రంకొండ మార్కెట్ యార్డులో మామూలుగా రూ.1800 నుండి 2000 పోయేది, అలాంటిది ఇంత ధర పోవడం సంచలనమైంది. మార్కెట్ యార్డ్‌లో ఈ ధర తెలిసిన ప్రతి ఒక్కరు ముక్కున వేలేసుకుంటున్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

వాల్మీకిపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయశాఖ ఎఒ హేమలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీలోపు సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ లేదా 1బి, ఆధార్‌కు లింకు ఉండే మొబైల్ తమ వెంట తెచ్చుకోవాలని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే కేంద్ర, రాష్ట్ర పథకాలు వర్తిస్తాయన్నారు.

## ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ఎన్ డి కిట్స్ పంపిణి

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గోపవరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు శనివారం ఎంఎన్‌డి కిట్స్ పంపిణి చేసి, కాళ్ళు శుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షములో కాళ్లకు ఇన్ఫెక్షన్ వచ్చి పుండ్లు ఏర్పడుతాయని, ఫైలేరియా వ్యాధి, క్యూలెక్స ఆడదోమ, ఫైలేరియా వ్యాధి కారక క్రిములు కలిగిన, ఖరేరియా బ్రాంక్రాఫ్టీ, బ్రుజియామలై, అనే కారకక్రిమి వలన వస్తుంది అని టి. నరసింహా రెడ్డి సబ్ యూ నిట్ ఆఫీసర్, ప్రజలకు తెలియజేశారు. ప్రజలు అందరూ పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దోమకాటుకు గురి కాకుండా ప్రతి వక్కరు దోమ తెరలు వాడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, మహేశ్వరరెడ్డి, మురళి, ఏఎన్ఎం సుజాత, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాలుగు బైకులు స్వాధీనం, ఇద్దరు అరెస్ట్

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



జిల్లాలోని పలు ప్రాంతాలలో దొంగిలించిన నాలుగు బైకులను స్వాధీనం చేసుకున్నామని సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలో బైకు చోరీకి గురైందని స్టేషన్లో కేసు నమోదు చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం సీతారాంపురం క్రాస్ రోడ్ వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా, దొంగిలించిన బైకు ను గుర్తించామన్నారు. దొంగిలించిన బైక్ పై వెళుతున్న లాజరయ్య,రవీంద్రాను విచారించగా జిల్లాలోని కడప రిమ్స్, కడప టౌన్, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ళ పట్టణంలో దొంగిలించిన నాలుగు బైకులను బొప్పాపురం గ్రామానికి సమీపంలో అమ్ముకోవడానికి సిద్ధంగా ఉంచిన బైక్ లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇద్దరి పై కేసు నమోదుచేసి అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న కేసులో ముద్దాయి అరెస్ట్



పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

గంజాయి అక్రమ రవాణా కేసులో ముద్దాయిని అరెస్ట్ చేశామని సిఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అక్రమ గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం రావడం తో వెంటనే మా సిబ్బంది తో కలిసి చితా నందనగర్ లోని కనుముల పూటి రమణయ్య వద్ద నుండి 1081 గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకున్నామన్నారు. సదరు ముద్దాయి ని విచారించగా కడపటౌన్ కు చెందినా పొట్టి పోగు ప్రవీణ్ నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుక్కోని పోరుమామిళ్ల టౌన్ లో ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నట్లు తెలిపారు. ముద్దాయిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కొండారెడ్డి పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్



సుండుపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ని హైస్కూల్ మైదానం ఆవరణలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ఈ కార్యక్రమం హెడ్ మాస్టర్ జయన్న నేతృత్వంలో నిర్వహించిన సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ కూటమి నేతలతో కలిసి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమక్షంలో మైదానంలో పూడ్చిన మొక్కలు ప్రస్తుతం చెట్లుగా పెరగడంతో ఆ చెట్ల క్రింద పాదులను శుభ్రం చేస్తూ పచ్చి గడ్డి చిత్తు కాగితాలు పిచ్చి మొక్కలు లాంటివి తొలగిస్తూ శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీశ్ మండల అధ్యక్షులు యస్ వి రమన్ గౌడ్ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జి కె వెంకటరమ రాజు, మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య, ఆచారి తదితర ఉమ్మడి పార్టీల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## పరిసరాల్ల పరిశుభ్రతతో రోగాల్లు దూరం

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :



పరిసరాలు పరిశుభ్రంగా ఉంటె రోగాలు దూరం అవుతాయని లింగాల ఎంపీడీవో లోకేశ్వర రావు అన్నారు. ప్రతినెలా మూడోశనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజలతో కలిసి శనివారం ఆయన నిర్వహించారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈనెలలో సోర్స్ రిసోర్స్ ఇతివృత్తంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం, మనచుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచి, దోమలుపెరగకుండా చూడడం, మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టి, పర్యావరణ పరిరక్షణకు కృషిచేయడం ద్వారా మనఇంటినే కాకుండా,మొత్తం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచినప్పుడే స్వచ్ఛాంధ్ర స్వప్నం సాకారం అవుతుందని, అదేవిధంగా అడవులను విచక్షణా రహితంగా నరికివేయడంవల్ల, జంతువుల ఆవాసాలను ధ్వంసం చేయడం, అడవులలో నీటివనరులు లేకుండా చేయడం తదితర మానవ దుశ్చర్యల వల్ల చిరుతపులు లాంటి వన్యప్రాణులు మన ప్రాంతంలోకి చొరబడుతున్నాయని, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అటవీ పెంపకం పై శ్రద్ధ చూపాలని ఆయన తెలిపారు. ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూలు నుండి మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ, మానవ హారం నిర్వహించి, పచ్చదనం పరిశుభ్రత, క్లీన్లినెస్ డ్రైవ్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి ఫ్లోరెన్స్ ఫెబి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ సాతుపాటి ప్రసాద్, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీవో గంగరాజు, వెలుగు ఏపీఎం రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండల కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ విధానంతో నాణ్యమైన విద్య సమకూరుతుంది

సంబేపల్లి ఫిబ్రవరి15 ప్రభాతవార్త..



ప్రభుత్వం నూ తనంగా ప్రవేశపెట్టిన క్లస్టర్ విధానంతో విద్యా ర్థులకు నాణ్యమైన విద్య సమకూరుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం తెలిపారు. శనివారం మధ్యాహ్నం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంప్లెక్స్ సమావేశాలను రెండు రోజులపాటు నిర్వహించడం వల్ల ఆయా పాఠశాలలలో బోధన కుంటుపడేదని, సింగల్ టీచర్ పాఠశాలల నిర్వహణ కష్టంగా ఉండేదన్నారు. ఈ లోటుపాట్లను తొలగించడానికి ఇకనుంచి క్లస్టర్ సమావేశాలను ప్రతినెల మూడవ శనివారం అర్ధ రోజు మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాల్లో ఉపాధ్యాయులు తమ తమ ఆలోచనలను ఒకరితో ఒకరు పంచుకోవడం ద్వారా వృత్తిపర నైపుణ్యం సమకూరుతుందన్నారు. తమ పాఠశాలల్లో అమలు చేసే ఉత్తమ పద్ధతుల గురించి ఈ సమావేశాల్లో చర్చించాలన్నారు. ఉపాధ్యాయులు తమ బోధనలో సాంకేతికతను జోడించడం ద్వారా బోధనతోపాటు అభ్యసనం కూడా సులభం అవుతుందన్నారు. అంతేకాక విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, డిజిటల్ వింగ్ జిల్లా నోడల్ అధికారి అశోక్ రెడ్డి, పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం

వేంపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :

పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, జిల్లా జడ్పీ సిఈవో ఓబులమ్మ అన్నారు. శనివారం వేంపల్లిలోని అమ్మవారిశాల వీధిలో స్వచ్ఛఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపిడివో కుళాయమ్మ, ఇవోపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ అధికారి సుబ్బారెడ్డి, ఏవో సోమశేఖర్ రెడ్డి, సిబ్బంది రఘునాథ్ రెడ్డి, మల్లికార్జున, వార్డు సభ్యుడు అంజి, డ్వాక్రా మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్చన విద్యాసంస్థల దాతృత్వం అభినందనీయం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ఫిబ్రవరి 15ప్రభాత వార్త

నిరుపేదల ఇంటి గృహాలపై సూర్య ఘర్ పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించడానికి సామాజిక బాధ్యత కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్ల ఏర్పాటు నిమిత్తం అర్చన విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నందలి చాంబర్లో రాయచోటి అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. మదన్మోహన్ రెడ్డి రూ.5,72,512 విలువ గల చెక్కును కలెక్టరుకు అందజేశారు. ఈనెల ఒకటవ తేదీన సంబేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించిన నేపథ్యంలో నలుగురు పేదల ఇండ్లపై ఏర్పాటు చేసిన 2 కిలో వాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్లను ముఖ్యమంత్రి ప్రారంభించి ఉన్నారు. సామాజిక బాధ్యత కింద సదరు సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్ల ఖర్చును భరించేందుకు అదే రోజు అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం నాడు అందుకు సంబంధించిన చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్‌ను కలెక్టర్ అభినందించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల ప్రతినిధి భరత్ రెడ్డి పాల్గొన్నారు.

## శాన్విలో పర్యావరణ ప్రాముఖ్యత సమ్మేళనం

(అన్నమయ్య ప్రతినిధి, ప్రభాతవార్త).

బోయనపల్లి లోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ నందు శనివారం పర్యావరణ ప్రాముఖ్యతపై సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ పర్యావరణ ప్రాముఖ్యత పై ఇలాంటి సమ్మేళన కార్యక్రమాలు అనేక జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. టి. జ్ఞాన యుద్ధం శాస్త్రవేత్త, అసిస్టెంట్ హైడ్రోజియాలజిస్ట్, భారత ప్రభుత్వ సి జి డబ్ల్యు బి డాక్టర్ టి. జ్ఞాన యుద్ధం, (197882)డిప్యూటీ చీఫ్ హైడ్రోజియాలజిస్ట్, కోల్ ఇండియా (19822001), సీనియర్ ఎన్వి. కన్సల్టెంట్, గిళివీజూ ఇంజనీర్స్, కెనడా (2001 2004),వైస్ ప్రెసిడెంట్, సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ ఆర్కాడిస్ కెనడా మాజీ డ్రోజియాలజిస్టులు, ప్రొవిన్షియల్ ఆఫీసర్స్ , పర్యావరణ మంత్రిత్వ శాఖ, వాతావరణ మార్పు, ప్రభుత్వం ఒంటారియో, కెనడా (2020 నుండి ఇప్పటి వరకు) భూగర్భ శాస్త్రం రిటైర్ ప్రొఫెసర్, యస్. వి. యూనివర్సిటీ, తిరుపతి డాక్టర్ కే కేశవరాజు పాల్గొన్నారు. డా. టి. జ్ఞానయుద్ధం మాట్లాడుతూ పిల్లలకి పర్యావరణం గురించి పరిశోధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ సి. ఇ. ఓ శంకర్‌రాజు, ప్రిన్సిపల్ విజయ నిర్మల, వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

సంబేపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త..



ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరిశుభ్రత ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్లకార్డులు చేతబట్టి విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. ప్రజలలో ఉన్న బహిరంగంగా చెత్త వేసే అలవాటును మానుకోవాలని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రపై ర్యాలీ



తొండూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :

తొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీ కార్యక్రమం విద్యార్థులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆరిఫుల్లా, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, ఈవోఆర్డీ సాయి కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అరిఫుల్లా మాట్లాడుతూ ఆరోగ్యవంత మైన సమాజం కోసం పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. ఇంటి నుండి చెత్తను శుభ్రమైన పద్ధతిలో నిర్దేశించిన ప్రదేశంలో వేసి కంపోస్టుగా తయారు చేయవచ్చని తెలిపారు, ఈవోఆర్డీ సాయికుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి నీలి, ఆకుపచ్చ, ఎరుపు రెండు డబ్బాలను ఇస్తామని నీలం రంగు డబ్బాలో తడి చెత్తను. ఆకుపచ్చ డబ్బాలో పొడి చెత్తను. ఎరుపు రంగు డబ్బాలో హానికర పదార్థాలను పంచాయతీ వాహనము వచ్చినపుడు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, ఉపాధ్యాయులు కృష్ణా రెడ్డి ప్రదీప్, అంగన్వాడీ సూపర్ వైజర్ రమణమ్మ సిబ్బంది. వెలుగు, పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీని స్వచ్ఛ ఆంధ్రగా చేసుకోవాల్సిన బాధ్యత మనదే

బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, కావున ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్డిఒ చంద్రమోహన్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా రెవెన్యు డివిజనల్ అధికారి చంద్ర మోహన్ ఆధ్వర్యంలో బద్వేల్ తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి, బద్వేల్ తహశీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ గోపాల్ ,రెవెన్యు సిబ్బంది, పోలీసు సిబ్బంది, పురపాలక సంఘంలో అందరూ సచివాలయాల సిబ్బంది పాల్గొని పరిసరాలు శుభ్రం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రత చాలా అవసరమని అందరూ దీనిపై దృష్టి సారించి ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ్ ఆంధ్ర మరియు స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మన చేతుల్లోనే ఉందన్నారు. బద్వేల్ పురపాలక సంఘంలోని సచివాలయాల పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ స్కూల్ లు మరియు కాలేజ్ లలో నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త పొడి చెత్త వేరు చేయుట,హోం కంపోస్టింగ్ పైన అవగాహన కల్పించారు.కోటవీధి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మునిసిపల్ కమీషనర్ పాల్గొని విద్యార్థినులకు చెత్త పొడి చెత్త పొడి చెత్త వేరు చేయుట గురించి అవగాహన కల్పించారు.



## కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి పనులు

సుండుపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:

తరాలు గుర్తిండి పోయాలా కూటమి అభివృద్ధి పనులు చేస్తుందని సుండుపల్లి మండల టిడిపి యువ నాయకుడు నితిన్ మౌర్య రెడ్డీ అన్నారు . కూటమి ప్రభుత్వంలో నాయకుల సమిష్టి కృషితోనే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన తెలియజేసారు. మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు,మెయిన్ రోడ్డు నుండి పట్టణంలోని పాత సాయి స్కూల్ వీధికి సిసి రోడ్డు వేసేందుకు పరిశీలించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వంలోని అభివృద్ధి జరిగిందని మళ్లీ మన ప్రభుత్వంలోని అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని అన్నారు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సిసి రోడ్లు వేస్తూ మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం నాయుడు పంచాయతీరాజ్ ఏ ఈ జయసూర్య నాయక్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గోవిందమాలాదారులు రెడ్డయ్య రాజు,గద్దం రామ చంద్రయ్య,గోవింద మాలదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్‌చే స్వచ్ఛాంధ్ర



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**
పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఒంటిమిట్టపల్లె నందు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తడి, పొడి చెత్తలపై ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పడాలని సూచించారు. చెత్తను రోడ్డుపై, ఇంటి పరిసర ప్రాంతాల్లో వేయడం వల్ల అంటురోగాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.అరుణ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు అమరేశ్వర్, మంజు, బాలాజి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండడమే లక్ష్యం



మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**
గ్రామ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండడమే తమ లక్ష్యమని కురవంక గ్రామ సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. శనివారం పంచాయితీ పరిధిలో శ్రీసీతారామ కళ్యాణ మండపం వద్ద స్వస్థ్య ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఆహారపు అలవాట్లు, వాతావరణ ప్రభావంతో ప్రజలు పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. మానసిక ఆందోళనలతో బీపి, షుగర్ వంటి వ్యాధులకు గురవుతున్నారన్నారు. ప్రజలు మంచి ఆహార అలవాట్లు అలవర్చుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈఈ కార్యక్రమంలో బివైఎస్ అధ్యక్షులు పునిత్, నాయకులు శ్రీనివాసులు, వార్డు మెంబర్ నాగరాజు, చిప్పిలి మాజీ సైనికుడు శివారెడ్డి, చెంగ్రాయుడు, చిరంజీవి, హరి, వైద్యసిబ్బంది నందిని, సుజాత, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడితోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు

**రామసముద్రం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**
అన్నమయ్యజిల్లా ఉమ్మడి చిత్తూరుజిల్లా పుంగనూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలో రామసముద్రం మండలం అన్నమయ్యజిల్లా, మండలంలోని పైగడ్డ గ్రామీ సమీపంలో ఉన్న బాలసముద్రం వద్ద శనివారం ఉదయం అగ్నిప్రమాదం నందు మామాడి చెట్లు, నీలగిరి చెట్లు అగ్నిప్రమాదానికి గురైనది. అగ్నిప్రమాదంలో మామిడి చెట్లు, నీలగిరి, కల్ల, డ్రిప్పు పైపులు అగ్ని ప్రమాదానికి గురైనది. చుట్టుపక్కల మామాడితోటలు ఉన్నాయి. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టట వల్ల జరగి ఉందోచ్చునని తెలిపారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి ఆర్పారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోండి




సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతున్న దృశ్యం

**పీలేరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**
యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మండల ఎస్ హెచ్ జి మెగా రుణమేళ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు రూ.2 కోట్ల రుణాలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ చీఫ్ మేనేజర్ పరుశురామ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి మహిళ తీసుకున్న ఋణం ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని తెలియజేశారు. మండల ఎపియం జోహార్ బాషా మాట్లాడుతూ మహిళా సంఘాలలో తీసుకున్న రుణాలతో వారి యొక్క జీవనోపాధిని మెరుగు పరచుకొని ప్రతి ఎస్ హెచ్ జి మహిళా సంఘాలు లక్షాధికారి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమణ, ఫీల్డ్ ఆఫీసర్ తేజ రెడ్డి, సీసీలు సంఘమిత్రలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్,స్వచ్ఛ దివస్

**రామసముద్రం, పిబ్రవరి 15 ప్రభాతవార్త**

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రతినెల శనివారం రోజున నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం రామసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో భానుప్రసాద్,మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు , జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించడం జరిగింది. ఆయా ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుప్రసాద్,విజయ్ కుమార్ గౌడ్, టిడిపినాయకులు బందెల శివ, సమతా సేవ సంగ్ దళ్ అధ్యక్షులు జయరాజ్, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ,నాగరాజు,పీడీ చంద్ర, నారాయణ స్వామి సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా రాజన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పట్టణంలో గత మూడేళ్లుగా టిడిపి బీసీ నాయకులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పేదల పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరాయంగా ప్రతి శనివారం పేదలకు అన్నదాన చేయడం అందులో 1000 మంది పాల్గొనడం సంతృప్తిని కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ సీతంపల్లి రమణ నల్లం రవిశంకర్ బంగి శివ యేసునాథరెడ్డి బోడెం ప్రసాద్ నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు జయచంద్ర యాదవ్ చింతల రాఘవేంద్ర యాదవ్ పూల బాషా తదితరులు పాల్గొన్నారు.

## అమ్మేసిన కోడె దూడ స్థానే కొత్త కోడె దూడ కొనకం



మల్లయ్య కొండకు కోడెదూడను ఊరేగిస్తున్న టిడిపి నాయకులు.

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ః**
మల్లయ్య కొండలో స్వామికి దాతలు ఇచ్చిన ఓ కోడెదూడ పశువులను, మనుషులను కుమ్మేస్తోందని గత కొన్ని రోజుల క్రితం అమ్మేశారు. ఈ విషయమై కొందరు టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై లోకేష్ రెడ్డి విచారణలో కొత్త కోడె దూడను కొంటామని ఈవో మునిరాజా హామీ ఇచ్చారు. శనివారం సుమారు 42 వేల విలువైన దేశీయ కోడె దూడను కొని ప్రత్యేక పూజలు నిర్వహించి తంబళ్లపల్లె పురవీధుల్లో ఊరేగించి అనంతరం మల్లయ్య కొండ స్వామి పశువులలో వదిలారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తమ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి,బేరి శ్రీనివాసులు, ఆదిరెడ్డి, నరసింహులు, బి.ఎం.ఆర్, కృష్ణమూర్తి నాయుడు, జగదీష్, మ్యూజికల్ శివ, మణి, సోమశేఖర్, అల్లావుద్దీన్, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, సామిరెడ్డి, నరేంద్ర, జనసేన వై నర్సింహులు, మహేష్, మధు, ఐసుల కిట్ట, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు మెగా జాబ్ ఎలా

**ఎడ్యుకేషన్: ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ః**
నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి తమ సొంత నిధులతో మెగా జాబ్‌మేళాను కడపలో ఏర్పాటు చేశారు, కడప నగరంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల నందు ఫిబ్రవరి 16 ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది, జిల్లాలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవచ్చు ఈ జాబ్ మే లాక్ దాదాపు 60 కంపెనీలు రానున్నాయి. ప్రముఖ టెక్ సాఫ్ట్వేర్ మ్యానుఫ్యాక్చరింగ్ మార్కెటింగ్. కంపెనీలు రానున్నాయి. రాష్ట్రంలో ఎంతో వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ లోని నిరుద్యోగ యువత ఉపాధి కల్పన ధ్యేయంగా ఈ మెగా జాబ్ మేలని ఏర్పాటు చేశారు సుమారు 6000 ఉద్యోగాలు కల్పించే విధంగా ఏర్పాటు చేసినట్టుగా తెలుగుదేశం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నిరుద్యోగ యువత ఆన్లైన్లో తమ పేర్ల నమోదు చేసుకున్నారు. ఫిబ్రవరి 16 తేదీ నాటికి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకొని నిరుద్యోగులు జాబ్ మేళాకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ నేరుగా హాజరు కావచ్చు అని నిర్వాహకులు తెలిపారు

## విజయవంతంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

**పీలేరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**
స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. 3వ శనివారం కార్యక్రమంలో భాగంగా పీలేరు ఏపీ ఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాన్స్కో ఉద్యోగులు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, అధికారులు, ప్రజలు వేర్వేరుగా కార్యక్రమాలను నిర్వహించారు. ట్రాన్స్కో ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి తమ కార్యాలయం పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఈఓ గురు మోహన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్లె కార్డులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రాన్స్కో ఏడిఈ అమీర్, ఏఈలు ఇలాహి, ఉదయ్, సిబ్బంది, పీలేరు మండల ఎంఈఓ లు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, హెచ్ఎం సురేంద్ర నాథ్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ మదన్మోహన్, టిడిపి నాయకులు పురం రామ్మూర్తి, బిజెపి రమణ, జనసేన నాయకులు సుధాకర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు జె. అరవింద్, ఎస్.ఎల్.వి సంజీవయ్య, రేవూరి సుధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం



**ముద్దనూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
ఇంచార్జ్ తహసిల్దార్ విధులు నిర్వహిస్తున్న వరద కిషోర్ రెడ్డికి శనివారం నాడు కడప జిల్లా కలెక్టర్ కార్యాలయా ఆవరణలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ఇంచార్జ్ తాసిల్దార్ తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గ రెవిన్యూ డివిజన్ పరిధిలో తనకు విధించిన విధులలో ఎటువంటి జాప్యం లేకుండా సక్రమంగా విధులను నిర్వర్తించడంతో బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డును ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదితిసింగ్ ముద్దనూరు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించండి



**చాపాడు. ఫిబ్రవరి. 15. ప్రభాతవార్త:**
ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలని చాపాడు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. శనివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి యందు ఆటో డ్రైవర్లతోట్రాఫిక్ నియమాలపై అవగాహనస దస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు యూనిఫామ్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిరైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**కురబలకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

పట్టాదారు పాసుబుక్కు కలిగిన ప్రతిరైతు రైతు సేవా కేంద్రాల్లో విశిష్ట గుర్తింపుకోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కురబలకోట ఏఓ రాధ తెలిపారు. రైతులకు వ్యవసాయ శాఖద్వారా అమలుచేసే అన్ని ప్రభుత్వ పథకాలను పొందాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకొన్న ప్రతి రైతు ఈకేవైసి చేసుకొని లబ్దిపొందాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయశాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం లబ్ది పొందాలంటే రిజిష్ట్రేషన్ చేయించుకుటే విశిష్ట గుర్తింపు సంఖ్య పొందవచ్చునన్నారు. రిజిస్ట్రేషన్ కోసం రైతులు తమ అధార్‌లింక్ కలిగిన సెల్‌ఫోన్, పాసుబుక్కు తీసుకొని మీ సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఆమె కోరారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ముద్దనూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
పట్టణంలోని గ్రామపంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ మేజర్ పంచాయతీ కార్యాలయము నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పాటు అయ్యారు. ఈ ర్యాలీలో హైస్కూల్ విద్యార్థులు, స్వయం సహాయక బృందాలు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు, ఐసిడిఎస్, అంగన్వాడి వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం ప్లాస్టిక్ వేరు చేయడం ప్రతి కుటుంబము చెత్తను హరితరాయబారులకు అందచేయాలని పంచాయతీ కార్యదర్శి అయినా నరసింహులు అవగాహన కల్పించారు మరియు అందరి చేత స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలవలపాటి ముకుంద రెడ్డి, సీఐ దస్తగిరి, ఎక్సైజ్ సీఐ విన్నీలత, ఎంఈఓ నాగేశ్వర నాయక్, ఉపాధి హామీ ఏపీవో గంగయ్య, వెలుగు ఏపీఎం అపర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి, మండల విస్తరణాధికారి వీరభద్రుడు, గ్రామపంచాయతీ సర్పంచ్ బోనం సరళ, హైస్కూల్ సిబ్బంది, డిపిఆర్ శ్రీధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట కృష్ణారెడ్డి మరియు హరిత రాయబారులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపులు మానుకోవాలి

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

స్వచ్ఛమైన, నాణ్యమైన పరిశుభ్రమైన తాగునీరు అందిస్తూ, 20 మందికి పైగా ఉపాధి పొందుతున్న వైయస్సార్ వాటర్ ప్లాంట్‌ను తొలగించడం భావ్యం కాదని వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దేవిరెడ్డి ఆదిత్య అన్నారు. శనివారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో దేవిరెడ్డి ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలకి వచ్చాక వైసిపి నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్న, అనుమతులు ఉన్నా వాటర్ ప్లాంట్స్‌ను తొలగిస్తున్నారన్నారు. టిడిపి నాయకులు దారుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మియా, కంచుపాటి బాబు పాల్గొన్నారు.

### సైనిక్ డిపార్ట్మెంట్‌కు స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**
కడప ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని సైనిక్ భవన్ ఎదురుగా ఉన్నటువంటి సైనిక డిపార్ట్మెంట్ సంబంధించిన 0.5 సెంట్లు ఖాళీ స్థలం గుర్తింపు లేని జిల్లా ఎక్స్ సర్వీస్మెన్ పెన్షనర్స్ అసోసియేషన్ కు అప్పటి తాసిల్దార్ ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చారని జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కెవి. రావు ఆరోపించారు. దీనిపైన సమగ్రమైన విచారణ జరిపి ఆ స్థలాన్ని సైనిక డిపార్ట్మెంట్ కే కేటాయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కడప జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పుల్లయ్య నాయుడు, జనరల్ సెక్రెటరీ వి.గోవర్ధన్ రెడ్డి, సభ్యులు కే ఓబులేసు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## జూదం స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

### 16 ద్విచక్ర వాహనాలు 2.20 లక్షలు స్వాధీనం



**పెద్దమండెం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**
మండలంలోని బండమీద పంచాయతీ తూర్పు దిక్కున హెచ్ఎంఎస్ కాల్వ సమీపంలో పేకాటరాయిల్లో పై అందమైన జిల్లా ఎస్పీ స్పెషల్ పోలీసులు మెరుపు దాడి చేసి 15 మందిని అదుపులోకి తీసుకున్నారు 16 వాహనాలను సీజ్ చేశారు గత కొంతకాలంగా ఇక్కడ సరిహద్దు ప్రాంతంలో జూదం జోరుగా సాగుతున్నదంతో పోలీసులకు సమాచారం అంది శనివారం ఉదయం పేకాట రాయుళ్ల స్థావరాలపై దాడి చేశారు వారి వద్ద నుండి భారీగా సొమ్ము వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పివి రమణ తెలిపారు.

## ప్రధాని మోడీ, రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ చిత్రపటాలకు రాజంపేటలో పాలాభిషేకం



**( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )**
పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట మీదుగా గత పది సంవత్సరాలుగా దేశ రాజధాని ఢిల్లీకి వెళుతున్నా ఇక్కడ స్టాపింగ్ లేదు. అయితే శనివారం సంపర్‌క్రాంతి రైల్వేఎక్స్ రైలుకు స్టాపింగ్ ఇవ్వడంతో కూటమి నేతలు పొంగిపోయారు. శనివారం రాజంపేట పాత బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలిలో ప్రధాని నరేంద్ర మోడీ ,రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. భారతీయ జనతా పార్టీ అన్నమయ్యజిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేస్తూ స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ తిరుపతి ఢిల్లీ వెళ్ళు ట్రైన్ సంపర్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రాజంపేటలో నిలుపుదల చేయుటకు కృషి చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, కేంద్ర రైల్వేశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సాయి లోకేష్ కృషితో ఈ ట్రైన్ నిలబెట్టడం ఈ ప్రాంతవాసులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు భాజపా నాయకులు పిండిబోయిన కృష్ణయాదవ్, వెంకటరామరాజు, నరేంద్ర రాజు, పట్టు పోగుల ఆదినారాయణ, కోడూరు ఆదినారాయణ, హిమగిరి నాథ్ యాదవ్, మురళీ, జయకుమార్ రెడ్డి, బాలుస్వామి, తోటరామయ్య, సునీత నారాయణ వర్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,మొగ రాజు రమణయ్య, లింగం ప్రభాకర్, కృష్ణయ్య,రూరల్ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, మునగాల కమలాకర్, పట్టణ అధ్యక్షులు రమణ, ఎస్టి మోర్చా నాయకులు పోతురాజు మస్తానయ్య, మైనార్టీ మోర్చా నాయకులు షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్వాన్ కొత్త నరసింహులు ఆకస్మిక మృతి

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పట్టణంలో నివాసం ఉంటున్న విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్యాత్మిక ప్రవాచకులు విద్వాన్ కొత్త నరసింహులు శనివారం ఆకస్మిక మరణం పొందారు. హిందీ ఉపాధ్యాయులుగా, రామాయణ, మహాభారత, భాగవత, భగవద్గీతాది గ్రంథాల ప్రవాచకులుగా కొత్త నర్సింహులు పట్టణ వాసులకే కాక జిల్లా వాసులందరికీ సుపరిచితులు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. విద్వాన్ నరసింహులు ఆకస్మిక మరణం పట్ల టిటిడి జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్వాన్ కొత్త నరసింహులు మరణం తీరని లోటని పేర్కొన్నారు.

## బొమ్మిశెట్టి కిరణ్‌ను పరామర్శించిన మంత్రి

**రామాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**


కిరణ్‌ను పరామర్శిస్తున్న మంత్రి

మండలంలోని సుద్దమళ్ళ పంచాయతీ, ఓబుల్‌రెడ్డిగారి పల్లెలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బొమ్మిశెట్టి కిరణ్‌ను శనివారం రాష్ట్ర రవాణా మరియు యోవజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బొమ్మిశెట్టి కిరణ్ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారని నేడు ఆయన అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. బొమ్మిశెట్టి కిరణ్ మంచి మెడిసిన్ వాడి త్వరగా కోలుకోవాలని మంత్రివర్యులు ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రన్న ఉపాధి స్కీమ్ ఇంటర్వ్యూలు

**సుండుపల్లి, పిబ్రవరి15, ప్రభాతవార్త:**
మండలంలోని అన్ని గ్రామాలకు సంబందించి చంద్రన్న ఉపాధి స్కీమ్ క్రింద లోన్లకు బిసి కార్పొరేషన్ ఈబిసి కార్పొరేషన్ మరియు కాపులకు సంబందించి దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు 18.2.2025 వ తేదిన మంగళవారం ఉదయము 9:30కి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయము సుండుపల్లె నందు ఆరు బ్యాంకుల లోన్స్‌కు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించబడును. సదరు లోన్స్‌కు సంబంధించి దరఖాస్తు దారులు ఆన్లైన్ అప్లికేషన్ ఫారం, రేషన్ కార్డు, కాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, విద్యార్థతలు ధృవ పత్రాలు ప్రతులు మొదలగు అన్ని డాక్యుమెంట్స్‌తో సహా హాజరు కావలసినదిగా వారికి తెలియజేయడమైనది.

## ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**ముద్దనూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన కొర్రపాడు గ్రామం నందు జమ్మల మడుగు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి ఆదేశాల మేరకు న్యాయవాది బాలాజీ రవికుమార్ న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయవాదులు గృహహింస చట్టాలు, బాల్యవివాహాలు, వరకట్న వేధింపులు ఫ్యాక్షన్ ముఠా కక్షలు వల్ల కలిగే అనర్థాల పైన మోటార్ వెహికల్ చట్టాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు.ప్రజలందరూ చట్టాలపై అవగాహ న కలిగి ఉండి, ఎటువంటి పరిస్థితులైనా ధైర్యంగా ఎదుర్కోవాలని,వారికి పో లీసు మరియు న్యాయ వ్యవస్థ తరపున సహాయ సహకారాలు ఉంటాయని ఆ యన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్ములమడుగు కోర్టు న్యాయవాదులు కిషోర్ మరియు దిలీప్, గ్రామ పంచాయతీ సెక్రటరీ బలరాముడు,వీఆర్వో ప్ర సాద్, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు కోర్టు కానిస్టేబుల్ గంగాధర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛ భారత్



**సుండుపల్లి, పిబ్రవరి15, ప్రభాతవార్త:**
ఈ రోజు స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛభారత్‌లో భాగంగా పీహెచ్‌సి రాయవరం నందు డాక్టర్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పీహెచ్‌సి పరిసరాలను శుభ్రపరిచారు. ప్రతి నెల మూడవ శనివారం. ఈ ప్రోగ్రాం చేస్తాం అనిచెప్పారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు ప్రోగ్రాం నందు ఎంపీహెఇఒ వీర నారాయణ సూపర్ వైజర్ ఎల్లమ్మ ఫర్మసిస్ట్ నరేష్ చిహెచ్ఒస్ సాల్మహన్, ప్రేమలత, ఎఎన్ఎమ్, ఆశాలు స్టాఫ్‌నర్స్ హేమలత పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మండల మీట్



**తంబళ్లపల్లె ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ః**
నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సర్వసభ్య సమావేశాలు జరగకుండా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఆరు మండలాలలో వైకాపా దౌర్జన్యంగా గత స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీలను, సర్పంచ్‌లను దౌర్జన్యంగా బెదిరించి ఏకగ్రీవం చేసుకున్నారని అధికార టిడిపి నాయకులు మండల మీట్‌లను అడ్డుకుంటూ వస్తున్నారు. మండలంలో అభివృద్ధి కుంటుపడి వచ్చిన నిధులు వృధా కాకూడదని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఇరువర్గాలతో చర్చించి మండల మీట్ సవ్యంగా జరగడానికి తన చాణక్యం ప్రదర్శించడంలో సఫలమయ్యాడు. ఈ సందర్భంగా ఎంపీపీ అనసూయ, ఉపాధ్యక్షులు శ్యామలమ్మ, కరీం టిడిపి కమిటీ సభ్యులు రెడ్డెప్ప రెడ్డి, బేరి శ్రీనివాసులు, తులసీధర్ నాయుడు, ఉత్తమ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, బిఎమ్ఆర్, జనసేన పార్టీ నుండి ఎద్దుల నరసింహులు మండలంలోని గ్రామాలలో తాగునీటి సమస్యలు, కొటాల, ప్రాజెక్టు, చౌడ సముద్రం ఏరు పై బ్రిడ్జిలు, కోసువారిపల్లి రహదారి, ఆర్ఎన్ తాండ పంచాయతీలో రహదారులు, పలు ప్రాంతాలలో కచ్చా రోడ్లు నిర్మాణాలు తోబాటు విద్యుత్ సమస్యలపై అధికారుల దృష్టికి తేగా ఎంపీడీవో సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను పరిష్కారానికి అందరి సహకారంతో కృషి చేస్తామని చెప్పారు. మండల్ మీట్లో మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్సై లోకేష్‌రెడ్డి ముందస్తుగా ప్రోటోకాల్ పాటించి మండలమీట్ సవ్యంగా సాగడానికి భారీ బందోబస్తు నిర్వహించారు.

## స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ అందరికీ స్ఫూర్తిదాయకం

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ః**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచి పారిశుధ్యం మెరుగుతో సంపూర్ణ ఆరోగ్యం పొందాలని సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజశ్రీ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమాలలో భాగంగా ఆసుపత్రి ఆవరణంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఆవరణంలోని పిచ్చి మొక్కలు తొలగించడం, రకరకాల పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు ప్రతి ఒక్కరు పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించి, ఆరోగ్య సూత్రాలు పాటించి సంపూర్ణ ఆరోగ్యం తో జీవించాలని సూచించారు. ఈ విషయమై స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ నిర్వహణ పై ఆసుపత్రి సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రభుత్వ ప్రమాణ పత్రం చదివి ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ గ్లోరీ, చంద్రమోహన్, బాలాజీ, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ లో వైద్య సిబ్బంది మానవహారం.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు ప్రతి కార్మికుడు కార్మిక శాఖను సంప్రదిస్తే గుర్తింపు కార్డు అందజేస్తామని అన్నమయ్య జిల్లా సహాయ కార్మిక కమిషనర్ పద్మావతి తెలిపారు. శనివారం రాజంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా సహాయ కార్మిక కమిషనర్ పద్మావతి, రాజంపేట కార్మిక శాఖాధికారి రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో కార్మికుల అవగాహన సదస్సుకు హాజరు అయ్యారు. కార్మిక చట్టాల పైన అలాగే కార్మికులకు అందేటువంటి సంక్షేమ పథకాలు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్క కార్మికుడు సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు కలిగి ఉండాలన్నారు. 110 రూపాయిలు జమ చేస్తే ప్రతిఒక్క కార్మికుడికి గుర్తింపు కార్డు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం కూడా ఆ దిశలో కార్మికుల ప్రయోజనాల కోసం ఆలోచిస్తూ వుందని చెప్పారు. ప్రతి కార్మికుడు కార్మిక శాఖ లో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇందులో ప్రభుత్వం నుంచి రావలసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా కార్మికులకు అందుతాయని తెలిపారు. గత ప్రభుత్వాల కంటే ఈ ప్రభుత్వం కార్మికులకు మంచి చేసే దిశగా అడుగులు వేస్తుందని చెప్పారు. జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర మాట్లాడుతూ రాజంపేట లో వుండే ప్రతి ఒక్క కార్మికుడికి సంక్షేమ కార్డు ఇవ్వాలని కోరారు. రాజంపేట లో దాదాపు 1000 మంది కార్మికులకు గుర్తింపు కార్డు లేవని చెప్పారు. ప్రతి ఒక్క కార్మికుడికి గుర్తింపు కార్డు అందచేయాలని వారిని కోరారు. అందుకు స్పందించిన రూపేష్ కుమార్ ప్రతి ఒక్క కార్మికుడు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అందజేస్తే తప్పకుండా గుర్తింపు కార్డు అంద చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్క కార్మికుడికి



అలాగే ప్రమాదాల భారిన పడే కార్మికులను ఆదుకొనే నాథుడే కరువయ్యారని అన్నారు. సరైన వైద్య సహాయం అందక అవస్థలు పడుతున్నారన్నారు. ఎన్నికల హామీగా ఇచ్చిన సంక్షేమ చట్టాన్ని త్వరగా అమలు చేస్తే కార్మికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం పైన ఆ బాధ్యత వుంది. రాష్ట్రం లో కానీ దేశంలో కానీ భవన నిర్మాణ కార్మికులు అభివృద్ధిలో పాలు పంచుకుంటున్నారన్నారు. ఈ నెల 24వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం అమలుకై అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటయ్య, మొహమ్మద్ హుస్సేన్, నరసింహ, ఈశ్వరయ్య, మల్లికార్జున, సుబ్రమణ్యం, రమణ, ఆంజనేయులు, రంగస్వామి, కసిం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



రాయచోటి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాను స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు ఖిస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ఖ్‌కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి శనివారం రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు డిఆర్ఓ, ఏఓ, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ఖి కార్యక్రమాలను నిర్వహించారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరివేసి శ్రమదానం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు కూడా వారి కార్యాలయాలలో స్వచ్ఛ దివస్ పాటించి శుభ్రత కార్యక్రమాలను చేశారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం ఖిస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నెల కొకటి చొప్పున 12మాసాలకు 12 అంశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫిబ్రవరి మాసంలో "వనరుమూల వనరు" అంశంతో స్వచ్ఛ కార్యక్రమాలను పాటిస్తున్నామన్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలలో పోగవుతున్న చెత్తను సమర్థవంతంగా తొలగించడమే కాకుండా, తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు విడివిడిగా వేరు చేయడం ముఖ్యమన్నారు. ఇందులో భాగంగా ఆకుపచ్చ డస్ట్ బిన్‌లో తడి చెత్తను, నీలం రంగు డస్ట్ బిన్ లో పొడి చెత్తను, ఎరుపు రంగు డస్ట్ బిన్ లో ప్రమాదకర, రసాయనిక వ్యర్థాలను వేసి చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని సూచించారు. పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజలందరూ దీనిని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని కోరారు. అన్నమయ్య జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఆర్ఓ పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ నాగభూషణం, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు





గోపవరం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కన్నుల పండువగా నిర్వహించారు. మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ అలంకారం నిర్వహించడం జరిగినది, తదుపరి పలువురు ప్రముఖులు వీడియో కాల్ ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు, తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ బుధవారం రోజున స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రావణి స్వామి గారికి ప్రత్యేక అభిషేకం కలదు కానీ ఈ అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు ఉదయం 5:30 గంటలు చేరుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు, స్వాతి నక్షత్రంలో స్వామివారి అభిషేకంలో పాల్గొనడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు,ఋణ బాధలు తొలగిపోతాయని మనసు మమత మనశాంతి ప్రశాంతత ఉంటుందని ప్రగాఢ నమ్మకం,వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన కైంకర్యం నిర్వహించిన వారు మన్యం భాస్కర్ రెడ్డి ధర్మపత్ని రమాదేవి, స్వామి పుష్ప అలంకరణ కైంకర్యం నిర్వహించిన వారు మునగ చలమయ్య కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో ప్రముఖులు, ప్రజలు పెద్దలు పాల్గొనడం జరిగినది

## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు





బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

మాఘమాసం పురస్కరించుకొని పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఉదయం ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామునే పంచామృత అభిషేకం, కుంకుమార్చన, తో పాటు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు, ప్రత్యేక ఉభయ దాతలుగా వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ సతీమణి వసంత లక్ష్మి పబ్బతి సత్యనారాయణ సతిమని శ్రీదేవి, లక్ష్మీనారాయణ రెడ్డి సతీమణి స్వర్ణలత శ్రీనివాసులు సతీమణి రాజేశ్వరమ్మ పెద్ది వెంకట సుధాకర్ సతీమణి వసంత లక్ష్మి, తుమ్మలపెంట సురేష్ బాబు సతీమణి జయప్రద దేవి, గొడిసిపాటి అంకయ్య సతీమణి రుక్మిణి కొణతాలపల్లి శ్రీనివాసులు సతీమణి వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం స్వామివారి ప్రత్యేక ప్రసాదాలను అందజేయడం జరిగింది. మాఘ మాసం కావున తెల్లవారుజామునండి పలువురు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు, మరియు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూర్ రమణ, సిద్దయ్య పూజారి హరితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శయనోత్సవం

రామసముద్రం.ఫిబ్రవరి 15ప్రభాతవార్త



మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి రథసప్తమి ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామికి శయనోత్సవం నిర్వహించారు.స్వామివారిని ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి అభిషేకాలు నిర్వహించి హోమాలు తోమాల సేవ ఉంజల సేవ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి బటర్,కులశేఖర్ బటర్ శ్రీనివాసరావు స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




బద్వేలు ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త ):

పట్టణం లోని శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సచివాలయ సిబ్బంది పాల్గొని పరిశుభ్రత, పర్యావరణం పై అవగాహనను పెంపొందించే లక్ష్యంలో అందరూ ఐక్యంగా నిలవాలన్నారు.వ్యర్థాల నిర్వహణ మరియు బాధ్యతాయుతంగా చెత్త పారవేసే విధానాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం తెలుగుగంగ రోడ్డు, ఆశ్రమం వీధి, కోటిరెడ్డి నగర్ వీధులలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ను పరిశుభ్రంగా పచ్చదనంతో తీర్చిదిద్దడంలో తమ కృషిని కొనసాగిస్తామని పరిశుభ్రతను కాపాడుతామని మరియు సమాజ భాగస్వామ్యాన్ని ప్రేరేపించడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో చైతన్య విద్యార్థుల ప్రభంజనం



బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

యోగి వేమన యునివర్సిటి విడుదల చేసిన 1,3,5సెమిస్టర్ ఫలితాలలో పట్టణంలోని చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్శిటి స్థాయిలో ర్యాంకులు కైవశం చేసుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ నరసింహులు శనివారం వెల్లడించారు. థర్డ్ సెమిస్టర్ బిఎస్సి హానర్స్ బాటని విభాగంలో పి. కల్యాణి, ఎమ్ స్వాతి టౌన్ ఫస్ట్ గా నిలిచారన్నారు.ఇదే విభాగంలో మరో ముప్పై మంది విద్యార్థులు 9.0సాధించడం జరిగిందన్నారు.థర్డ్ సెమిస్టర్ బి ఎస్సి కంప్యూటర్ సైన్స్ లో కె. శ్రీవర్షిత , మొదటి సెమిస్టర్ లో చిన్నకేశవులు, బాటని హానర్స్ విభాగంలో లక్ష్మీదేవి, మహినా,శిరీష, థర్డ్ సెమిస్టర్ బి ఎస్సి కంప్యూటర్ సైన్స్ విభాగంలో జి. పీరమ్మ, థర్డ్ సెమిస్టర్ బాటని హానర్స్ విభాగంలో నాగమల్లేశ్వరి, సాహితీ,ఫిఫ్త్ సెమిస్టర్ బిఎస్సి బిజడ్సి విభాగంలో ఎన్. చైతన్య కుమారి,థర్డ్ సెమిస్టర్ బి కామ్ హానర్స్ సిఏ నందు వి. శ్రీను అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విదర్థులను కరెస్పాండెంట్ మన్యం గౌతమ్ రెడ్డి అభినందిస్తు, ఈ విజయానికి కారకులైన కళాశాల అధ్యాపకులను శుభాకాంక్షలు తెలిపారు.

## గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ రంగనాథుడు

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :



శ్రీ రంగనాథ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు పులివెందులలో ఘనంగా సాగుతునాయి. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం శ్రీదేవి, ,భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి ఉత్సవమూర్తులను గరుడ వాహనం పై కూర్చోబెట్టి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం శ్రీరంగనాథ స్వామి గరుడునిపై అధిరోహించి పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆహ్వానించి పూజించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణరాజేష్ శర్మ, శశిధర్ శర్మ ,నాగ ఫణీంద్రశర్మ, రాజ సింహాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే లగిశెట్టి వివేకానందమూర్తి, తోటంశెట్టి జనార్ధన బాబు, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీదేవి, భూదేవి, శ్రీ రంగనాథ స్వామి ఉత్సవమూర్తులకు కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు పేర్కొన్నారు పూలంగల్ల కూడలి వద్దనున్న శ్రీ రంగనాథ స్వామి కాంప్లెక్స్ మండపంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ సుదీకర్ రెడ్డి తెలిపారు.

## కష్టపడ్డవారందరికి సముచిత స్థానం

### అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు

మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారందరికి అధిష్టానం సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు తెలిపారు. శనివారం పట్టణ సమీపంలోని దేవతానగర్ రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నిక అయ్యేందుకు సమిష్టిగా పని చేయాలన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నామినేటెడ్ పదవులు భర్తీకి చర్యలు తీసుకొంటారన్నారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుల మధ్య అధిష్టానం సయోధ్య కుదర్చిందని వీరి ఇరువురు ఇకనుంచి ఐక్యంగా ఉంటూ పార్టీ అధిష్టానం నుంచి వచ్చే ఆదేశాలను పాటిస్తారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా నిర్వహిస్తుందన్నారు. గత వైకాపా నిర్వాహకం వల్లే రాష్ట్రం ఆర్థికంగా దివాల దీసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, పార్లమెంటరీ జనరల్ సెక్రటరీ దొరస్వామినాయుడు, ఆర్‌జె.వెంకటేష్, సురేంద్ర యాదవ్, రెడ్డిశేఖర్, మధుబాబు, దేవరింటి శ్రీనివాస్, అరుణ్‌తేజ్, సుబ్రమణ్యం, మహబూబ్‌ఖాన్, మోడెం శివకుమార్, సుదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం ఎమ్మెల్యే నివాసం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు సుమారు 300లకు పైగా వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీల రూపంలో విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యలను ఆయాశాఖల అధికారుల ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా భూసమస్యలు, ఇంటిపట్టాలు, రేషన్‌కార్డులు, వికలాంగుల పెన్షన్లు, రోడ్లు, తాగునీటిసమస్య, మురుకు నీటి కాలువల నిర్మాణంపై ఎక్కువగా ప్రజలు విన్నవించారన్నారు. ప్రతి శనివారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకొంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, ఎంపిడిఓ తాజ్‌మస్రూర్, సిడిపిఓ సుజాత, తహశీల్దార్ దనంజనేయులు, వివిధశాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విశ్వం విద్యార్థులకు ఉద్యోగాలు




ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

కురబలకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధించారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఆల్‌డిఈటెక్ కంపెనీ నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో 56 మంది విద్యార్థులు పాల్గొనగా, 23మందికి ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కంపెనీ హెచ్‌ఆర్ బాబాపక్రుద్దిన్ ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు విశ్వం విద్యాసంస్థల ఛైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అకడమిక్ ఇన్‌చార్జ్ సుధాకర్, ప్లేస్‌మెంటు ఆఫీసర్ హర్షాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

కురబలకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :



విద్యార్థులు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకుంటే ఉద్యోగ అవకాశాలు, వ్యాపార వృత్తిపరమైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని రిసోర్స్‌పర్సన్ హరిహరన్ అన్నారు. శనివారం అంగళ్ళుకు సమీపంలోని విశ్వం కళాశాలలో ఫేస్‌ఫర్‌చెన్నై, విశ్వం డిగ్రీ కళాశాల సంయుక్తంగా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలంటే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ రమణారెడ్డి మాట్లాడుతూ వర్క్‌షాపులు, సెమినార్‌లను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో ఛైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేఎల్‌ఎం కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

కడప.ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

నగర శివారులోని కేఎల్‌ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రాంగణం శుభ్రపరిచారు.చెత్తను ఏరివేశారు, కొన్ని మొక్కల్ని నాటారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.రత్నమ్మ మాట్లాడుతూ. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా.కళాశాల విద్యార్థులు పలు కార్యక్రమాలు చేయడం ద్వారా వారికి కూడా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనడానికి అవకాశం కూడా దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ర్యాలీ



దువ్వూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుండి దువ్వూరు బస్టాండ్‌లోని మూడు రోడ్ల కూడలి వరకు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే ఈ ర్యాలీ చేపట్టామన్నారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే పలుచోట్ల కార్యాలయ సిబ్బంది చెత్త చెదారాన్ని ఎత్తి వేశారు. అలాగే మూడు రోడ్ల కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినోద్‌కుమార్, ఎంఈఓ భాస్కర్, హసింగ్ ఏఈ రమేష్ బాబు, సర్పంచ్ చంద్రాయుడు, కార్యదర్శి సత్యనారాయణ, ఏఈ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జొన్న రైతులకు న్యాయం చేస్తాం



దువ్వూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

క్రాసింగ్ జొన్న పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు విత్తన కంపెనీలతో చర్చించి న్యాయం చేస్తామని మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. ఇటీవల పత్రికలలో క్రాసింగ్ జొన్న సాగు చేసిన రైతులు దిగుబడి లేక నష్టపోయారని వార్తలు వచ్చాయి. దీంతో జిల్లా వ్యవసాయ అధికారులు ఈ విషయంపై చర్చించి నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో శనివారం విత్తన కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. మండలంలో సుమారు 2వేల ఎకారల్లో క్రాసింగ్ జొన్న వేసి నష్టపోయారని వారికి నష్ట పరిహారం ఖచ్చితంగా ఇవ్వాలని ప్రతినిధులను ఆదేశించారు. లేకపోతే రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి విత్తన కంపెనీలపై ఎటువంటి చర్యలు తీసుకోవాలో చర్చించి తీసుకుంటామని పేర్కొన్నారు. ఎటువంటి సమయంలో అయినా రైతులకు న్యాయం చేసేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ఈ చర్చలో కడప, నంద్యాల జిల్లాలకు చెందిన ప్రతినిధి పఠాన్ శెట్టి పాల్గొన్నారు.

## ట్రాఫీక్ నిబంధనలు పాటించాలి

దువ్వూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:



రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక బస్టాండ్‌లో ట్రాఫీక్ నిబంధనలు పాటించాలని రూరల్ సీఐ శివశంకర్ అన్నారు. ఆటోడ్రైవర్లు, వివిధ వాహణ డ్రైవర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లేనిచో జరిమానాలు విధిస్తామన్నారు. అలాగే మోటార్ సైకిళ్లను నడిపే వారు హెల్మెట్లను ధరించాలని, మైనర్‌లు వాహణాలు నడపరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### భూ వివాదాలు పరిష్కారం కావాలంటే

## రి సర్వే తప్పనిసరి

సంబేపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త..

రైతుల యొక్కభూ వివాదాలు పరిష్కారం కావాలంటే రైతులుభూములు రీ సర్వేతోనే పరిష్కారం అవుతాయని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు మండల పరిధిలోని శనివారం ఎస్ సోమవారం గ్రామంలో జరుగుతున్న భూ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు సోమవారం గ్రామంలో 3896 ఎకరాలు సమగ్ర భూ రీ సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు సర్వే కి సంబంధించిన గ్రామ బౌండరీలను గుర్తించడం జరిగిందన్నారు ప్రభుత్వ భూములను కూడా గుర్తించినట్లు ఆయన తెలిపారు ఇప్పటికే దళితపు 180 ఎకరాల పట్టా భూములకు సంబంధించి ఈ సర్వే చేయడం జరిగింది అన్నారు ప్రతి రైతు యొక్క సర్వే నెంబర్ కు ఎల్పిఎం నెంబర్ కేటాయించాలని అలాగే జాయింట్ ఎల్పిఎం లేకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సిసి శ్రీనివాసులు రెడ్డి తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి మండల సర్వే రెడ్డి శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



## గంగాభవాని విగ్రహం పునః ప్రతిష్ట వేడుకలు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

గోపవరం పంచాయతీ పరిధిలోని కాల్వకట్ట పొట్టిపాడు రోడ్డులో శనివారం అంగరంగ వైభవంగా శ్రీ భాకరాపేట గంగాభవాని విగ్రహ పున:ప్రతిష్ట మహోత్సవాన్ని కార్యనిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ను వేద మంత్రోచ్చారణ, శాంతిపూజ, హోమాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ, విగ్రహ పునఃప్రతిష్ఠా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో జమ్మలమడుగు నియోజకవర్గం భాకరాపేట గ్రామం మైలవరం ప్రాజెక్టు ముంపుకు గురైన సమయంలో అక్కడ నుండి తీసుకొని వచ్చిన గంగా భవానీ అమ్మవారికి స్థానిక భాకరాపేటలో చిన్న దేవస్థానం ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తూ వచ్చామని, ప్రస్తుతం దాతలు, భక్తుల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మించి, విగ్రహ పునఃప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించామని వివరించారు. ఈ సందర్భంగా దాదాపు 6000 మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు లక్ష్మిరెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యుల మైలవరంలోని భాకరాపేట, లింగారెడ్డి నగర్, ద్వారకా నగర్, భగత్ సింగ్ కాలనీ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

